ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
గురువారం | 18 డిసెంబర్ 2025 | 13 పేజీలు



ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

## వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

# పోలింగ్ ప్రశాంతం



ఈ చైతన్యం ఆదర్శనీయం

ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు










■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ చదురు, మదురు ఘటనలు మినహా మూడవ విడత పోలింగ్ ప్రశాంతం

■ ఉమ్మడి జిల్లాలో494 పంచాయతీలకు ఎన్నికలు ■ తుది విడతలో గులాబీకి అండగా

■ ముథోల్ నియోజకవర్గంలో సత్తా చాటిన కమలం ■ చివరి దఫా కాంగ్రెస్‌కు కాస్త నిరాశ

■ మొత్తంగా పంచాయతీల్లో అధికార పార్టీదే పై చేయి ■ భారీ భద్రత మధ్య కౌంటింగ్, ఫలితాల ప్రకటన

■ సీతాగొందిలో కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత ■ గ్రామస్తులు రాళ్లు రువ్వడంతో ఎస్సైకి గాయాలు, రెండు వాహనాలు ధ్వంసం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఓటర్లు ఏకపక్షంగా కాకుండా మూడు పార్టీలకు అవకాశమిస్తూ భిన్నమైన తీర్పునిచ్చారు. మొత్తం స్థానాలను పరిగణనలోకి తీసుకుంటే అధికార కాంగ్రెస్ పార్టీ మెజారిటీ గ్రామాల్లో పైచేయి సాధించి తన పట్టును నిరూపించుకుంది. చివరి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జోష్ తగ్గింది. దీనివల్ల కొన్ని నియోజకవర్గాల్లో లెక్కలు మారాయి. ముథోల్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థులు సత్తా చాటి, మెజారిటీ పంచాయతీలను కైవసం చేసుకున్నారు. తుడి విడతలో బీఆర్ఎస్ పుంజుకుని పలు కీలక గ్రామాల్లో విజయకేతనం ఎగురవేసి అధికార పార్టీకి గట్టి పోటీనిచ్చింది. మంత్రి వివేక్ ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరులో కాంగ్రెస్ రెబల్స్ ఏకంగా 11 మంది విజయం సాధించారు.

### ఒక్క ఓటు తేడాతో
## ఇద్దరు అభ్యర్థుల విజయం

నిర్మల్ జిల్లాలో మూడో విడత ఎన్నికల్లో ఒక్క ఓటుతో ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ పదవులు దక్కించుకున్నారు. బైంసా మండలం లింగా గ్రామంలో సుస్మిత రాణి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించింది. సుస్మితారానికి 143 ఓట్లు రాగా స్వాతికి 142 ఓట్లు లభించాయి. ముథోల్ మండలం రూవి ఎన్నికల్లో మల్లేష్ యాదవ్ సమీప ప్రత్యర్థి గంగాధర్‌పై ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు.



## తుది పోరులో ఓటర్ల విభిన్న తీర్పు

■ మూడు విడతల్లో కాంగ్రెస్ పార్టీ మద్ధతుదారులకు మెజార్టీ

■ అదే రీతిలో బీఆర్ఎస్‌ను బలపర్చిన ఓటర్లు..

■ సత్తా చాటిన 'కమలం' ■ తగ్గేది లేదన్న రెబల్, స్వతంత్ర అభ్యర్థులు

■ భారీగా ఖర్చు చేసిన అభ్యర్థులు ■ అయినా నచ్చిన వారినే గెలిపించిన ఓటర్లు

13 ▶





# అడెల్లి ఆలయంలో మండల పూజ

■ ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**సారంగాపూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** కోరిన భక్తుల కొంగుబంగారం అడెల్లి పోచమ్మ అమ్మవారు అని మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలం అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయంలో బుధవారం నిర్వహించిన మండల పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆలయ పునః ప్రతిష్ట జరిగి బుధవారం నాటికి 41 రోజులు కావడంతో మండల పూజలను వేద పండితులు గురు మంచి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. అలాగే ఆలయం పరిసరాల్లో జంతుబలి నిషేధం సైతం విధించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఆలయాన్ని ఏడు కోట్లతో నిర్మించడం జరిగిందని మిగతా అభివృద్ధి పనులను సైతం పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అమ్మవారి ప్రాశస్తం పెరగాలంటే ఇక ముందు నుండి గర్భగుడిలోకి ఎవరిని అనుమతించకూడదని సూచించారు శృంగేరి పీఠం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు చేపట్టాలని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పిస్తూ అమ్మవారి ఆశీస్సులు ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లోల మురళీధర్ రెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్త, అల్లోల సురేందర్ రెడ్డి , పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డిమాజీ జెడ్పీటీసీ, మహిపాల్ రెడ్డి మాజీ ఎంపిపి, ధర్మాజీ రాజేందర్ చైర్మన్, నారాయణ రెడ్డి, చైర్మన్, రాజు ఆడెల్లి మాజీ సర్పంచ్ తో పాటు ఆలయ అధ్యక్షులు భోజ గౌడ్ ధర్మకర్తలు పురోహితులు శ్రీనివాస్ శర్మ, లక్కాకుల నరహరి మాజీ కౌన్సిలర్, శ్రీకాంత్ యాదవ్ మాజీ వైస్ చైర్మన్, కొప్పుల శ్రీధర్ మాజీ వైస్ చైర్మన్, పతని భుమేష్ మాజీ వైస్



ఎంపిపి, మల్లేష్ మాజీ సర్పంచ్, ఉట్ల రాజేశ్వర్, దశరథ్ రాజేశ్వర్, పాకాల రామచందర్ పాకాల ఫౌండేషన్ చైర్మన్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేటలో ఓటు వేసిన ఎమ్మెల్యే కోవలక్ష్మి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** సర్పంచ్ తుది దశ ఎన్నికలలో భాగంగా బుధవారం రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామాలను అభివృద్ధి చేసే వారికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో ఎమ్మెల్యే భర్త కోవ సోనేరావు, కుమారుడు సాయి నాథ్, కుమార్తె మాన్విత బీఆర్ఎస్ మద్దతుతో బరిలో ఉన్న అభ్యర్థి బుర్సా పోచయ్య, తదితరులున్నారు.

## 500 మంది రైతులకు టోకెన్లు జారీ

**జన్నారం, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని పోన్కల్ క్లస్టర్ పరిధిలో ఉన్న పలు గ్రామాలలో 500 మంది రైతులకు టోకెన్లను జారీ చేశామని స్థానిక ఏఈఓ త్రిసంధ్య తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని అమ్ముకునేందుకు టోకెన్లను జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాలలో ఉన్న రైతులు అందరికీ టోకెన్లను జారీ చేస్తున్నామని ఆమె వివరించారు.

## అవ్వకు పోలీసు లాఠే...చేతి కర్ర..!



**బోథ్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** బోథ్ మండల కేంద్రం నుండి సొనాలకు వెళ్తున్న క్రమంలో ఒక వృద్ధ మహిళ వాహనం నుండి కింద పడి తలకు గాయాలకు గురి అయింది, ఈ క్రమంలోని అటుగా వెళుతున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవ తీసుకొని తన వాహనంలో ఉన్నటువంటి ఫస్ట్ ఎయిడ్ కిట్ అందజేసి, వెంటనే పీఎస్ఓలు, ఎస్కార్ట్ సిబ్బంది సహకారంతో అవ్వకు చికిత్స చేయడం జరిగింది. తదుపరి నడవలేని స్థితిలో ఉన్న అవ్వకు పోలీసు లాఠిని అందజేసి చేయూతనిచ్చారు.

## ఘనంగా పింఛన్‌దారుల దినోత్సవం



**మంచిర్యాల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు నేషనల్ పెన్షనర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గజెల్లి వెంక టయ్య, బండి రాజన్న, పుదారి నర్సయ్య, రాజమౌళి, జ్ఞాని, లక్ష్మీనారాయణ గౌడ్, రాజిరెడ్డి, లక్ష్మణ్, రాజేశం, రామస్వామి, పర్వతాలు యాదవ్, రాంరెడ్డి, గంగయ్య, శ్రీనివాస్, చారి, బాపు, పోశం పాల్గొన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ ఏరియా వాకర్స్ హె ల్త్ క్లబ్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత అటవీ శాఖ ఉద్యోగి తిరుపతిరెడ్డిని శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ హెల్త్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండేటి యోగే శ్వర్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, వాకర్స్ సభ్యులు చంద్రశేఖర్, వెం కటేశం, వియాన్, ప్రేమ్, రమేష్, వాకర్స్ పాల్గొన్నారు. మంచిర్యాల పెన్షనర్ భవనంలో జరిగిన కార్యక్ర మంలో సీనియర్ పెన్షనర్ నారాయణ, వీఎల్ నర్సింహులను సన్మానిం చారు. నాయకులు నాగేశ్వర్, వైకుంటం, తిరుపతి, రాజమౌళి, యోగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో 30 మందిపై కేసు

**గుడిహత్నూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** జిల్లా వ్యాప్తంగా తట్టి పోలీస్ యాక్ట్ అమలులో ఉందని, నిబంధనలకు విరుద్ధంగా గుమిగూడి ఉండవద్దని గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ తెలియజేశారు. కమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా 144 సెక్షన్ అమలులో ఉండగా గుమిగుడి ఉన్న 30 మందిపై కేసు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ సూచించబడిన నియమ నిబంధనలు పాటిం చాలని తెలిపారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని, ఎన్నికల ప్రక్రియ అనంతరం విజయోత్సవ ర్యాలీలు టపాకాయలు, రంగులు చల్లుకోవడం లాంటివి చేయకూడదని తెలిపారు.

## 163 బీఎన్‌ఎస్‌ఎస్ ఉల్లంఘించిన 30 మంది పై కేసు నమోదు

**బోథ్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉండడం వల్ల నిబంధనలకు విరుద్ధంగా బోథ్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో బుధవారం ఓటు వేసిన తర్వాత నిబంధనలకు విరుద్ధంగా గుమిగూడి ఉన్న వారిపై కేసు నమోదు చేసినట్టు బోథ్ ఎస్సై శ్రీ సాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదు అన్నారు. రంగులు చల్లుకోవడం, టపాకాయలు వెలిగించడం ఇలాంటివి చేయకూడదని తెలిపారు. ఇతరులను రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## బీమా నగదు అందజేత

**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** బుధవారం నిర్మల్ పోస్ట్ ఆఫీస్ పరిసరాలలో ప్రమాద బీమా నగదు రూ. 15 లక్షల చెక్కును శభానా బేగం సోన్‌కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తపాలా సూపరింటెండెంట్ గంప స్వామీ అందజేశారు. శభానా బేగం భర్త మొహమ్మద్ వాహిద్ ఉద్దీన్ గతంలో తపాలాశాఖ నిర్మల్ బ్రాంచ్‌లో రూ.755/-తో ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారు. ప్రమాదవశాత్తు ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆ ప్రమాద బీమా పాలసీకి సంబందించిన రూ. 15 లక్షల చెక్కును నామిని అయిన శభానా బేగంకి అందజేశారు.



# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు

### మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని మల్టీ జోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మల్టీ జోన్‌వన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి రెబ్బెన మండలంలోని గోలేటి సింగరేణి కాలరీస్ హైస్కూల్, ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ ప్రాథ మిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఏఎస్పి చిత్తరంజన్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది నిర్వహణ, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**డ్యూటీతో పాటు మానవత్వం చూపిన పోలీసులు...**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలీసులు ఓ వైపు విధులు నిర్వహిస్తూనే మరోవైపు ఓటర్లకు సహాయమందించి మానవత్వాన్ని చాటారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులకు సహాయం అందించారు. మం దమర్రి మండలం అందుగులపేట స్కూల్‌లో ఏఎస్ఐ మల్లేష్,



సారంగపల్లి (తుర్కపల్లి) గ్రామంలో విశ్వనాథ్, కోటపల్లి మండలం సిర్సాలో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ నితీన్‌లు వృద్ధులను ఎత్తుకొని, వీల్చెయిర్‌లతో పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగిం చుకోవడానికి సహాయపడ్డారు. పోలీసులు డ్యూటీతో పాటు మానవ త్వాన్ని చాటడం ప్రశంసనీయమని అధికారులు అభినందించారు.

## యోగ గురువు ఉమారాణికి

# డాక్టరేట్, డైనమిక్ యోగా అవార్డు

**బెల్లంపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణానికి చెందిన యోగా గురువు బోయ ఉమారాణి అరుదైన డాక్టరేట్, డైనమిక్ యోగ అవార్డులను అందుకున్నారు. ప్రముఖ యోగ గురువురాలు బోయ ఉమారాణికి గౌరవ డాక్టరేట్, డైనమిక్ యోగ అవార్డ్స్ ను మ్యూజిక్ బుక్ ఆఫ్ రికార్డు వారు అందచేశారు. ఈ నెల 13న మ్యూజిక్ బుక్ ఆఫ్ రికార్డు చైర్మన్ డాక్టర్ సీపీ యాదవ్ అవార్డుల్ని అందచేశారు. ఉమారాణి గత 25 సంవత్సరాలుగా అంకిత భావంతో యోగా నేర్పిస్తూ ఎంతోమందికి ఆరోగ్యపరంగా ఉపయోగపడుతున్నారు. యోగా మాస్టర్ గా చేసిన కృషితో ఎంతో మందికి యోగా అభ్యసింపచేశారు. యోగా కృషినీ చూసిన తెలంగాణ యోగ ప్రచార సమితి రాష్ట్ర కమిటీ వారు వెన్నంటే ఆమెను ప్రోత్సహించారు. వారిని కృషిని గమనించి మ్యూజిక్ బుక్



ఆఫ్ రికార్డు చైర్మన్ డాక్టర్ సీపీ యాదవ్ ఈ అవార్డులకి ఎంపిక చేశారు. రాజేంద్ర శైని, డాక్టర్ రామ అవతార్ శర్మ, డాక్టర్ హరి ఓం శర్మ, ఆర్పి హ్యాండ్, డాక్టర్ నిరంజన్ బిసి ఈ అవార్డు ఉత్సవంలో పాల్గొన్నారు. అవార్డు గ్రహీత ఉమారాణి దగ్గర శిక్షణ పొందిన సాధకులు, అభిమానులు ఉమారాణిని ప్రశంసించారు. అవార్డు గ్రహీత ఉమారాణి మాట్లాడుతూ అవార్డు రావడానికి తమ దగ్గర శిక్ష పొందిన సాధకులు అభిమానులతో పాటు తెలంగాణ యోగ ప్రచార సమితి రాష్ట్ర కమిటీ ప్రధాన కారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రచార సమితి వెన్నంటే ఉంటూ ప్రోత్సహించారన్నారు. అవార్డులు అందుకున్న సందర్భంగా రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# విజయోత్సవ ర్యాలీలు నిషేధం

### ఎన్నికల కోడ్ అమలులోనే ఉంది

### మంచిర్యాల డీసీపీ భాస్కర్

**మంచిర్యాల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లాలో ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమల్లోనే కొనసాగుతుందని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. బుధ వారం పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. మూడు దశల పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఏ విధమైన విజయోత్సవాలు, ర్యాలీలు, బైక్ శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండడానికి ప్రజలు, అభ్యర్థులు, నాయకులు సహకారం అందించాలన్నారు.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీసీపీ...**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజక వర్గంలో బుధ వారం జరిగిన మూడో విడత పోలింగ్ సరళిని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ పరిశీలించారు. జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లోని భీమారం, ఇందారం, జైపూర్, చెన్నూర్, కోటపల్లి మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి, బందోబస్త్ పై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎటువంటి అంతరాయం లేకుండా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.

# బెల్లంపల్లి రైల్వే స్టేషన్ డివిజనల్ మేనేజర్ విజిట్

## ఆటో స్టాండ్, మరుగుదొడ్లకు వినతి

**బెల్లంపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్, సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ ఆర్ గోపాల కృష్ణ సందర్శించారు. బుధవారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ కు వచ్చిన ఆయనకు పదో వార్డులో పర్యటించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాల కృష్ణ రైల్వే ఆటో డ్రైవర్లు తమ సమస్యలను విన్నవించారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేయాలని కోరారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ప్రయాణికుల సౌకర్యం కోసం ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేయాలని,స్టేషన్ బయటి ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించాలని వినతి పత్రం



అందచేశారు. డిఆర్ఎం గోపాల కృష్ణ వినతి పత్రం అందజేసిన వారిలో 10 వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కొక్కర చంద్రశేఖర్, స్టేషన్ ఆటో డ్రైవర్లు ఉన్నారు.

# ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు

## జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం మోతుగూడ, కాగజ్‌నగర్ మండలం కోసిని, రెబ్బెన మండలం ఇందిరానగర్, రెబ్బెన, తిర్యాణి మండలం కన్నెపల్లి, తిర్యాణి గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 3వ విడతలో భాగంగా ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్ మండలాలలో 108 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 2 స్థానాలు ఏకగ్రీవం కాగా 2 స్థానాలకు నామినేషన్లు రానందున 104 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 938 వార్డు సభ్యుల స్థానాలకు గాను 186 స్థానాలు ఏకగ్రీవం కాగా 8 స్థానాలకు నామినేషన్ దాఖలు కానందున 744 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు కనీస మౌలిక వసతులైన త్రాగునీరు,



విద్యుత్, దివ్యాంగుల కోసం ర్యాంపుల సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పంచాయతీ

# ఎన్నికల ప్రక్రియ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించి స్టేజ్ ఆర్.ఓ.లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో రద్దీ లేకుండా చూడాలని, ఓటర్లను వరుస క్రమంలో కేంద్రంలోనికి అనుమతించాలని, మధ్యాహ్నం 1 గంట లోపు వరుసలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుండి వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు వెల్లడించాలని తెలిపారు. సర్పంచ్ ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాల వెల్లడి తరువాత ఉప సర్పంచ్‌ను ఎన్నుకోవాలని, ఈ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా 3వ విడత ఎన్నికలు జరుగుతున్న ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలాల పోలింగ్ సరళిని ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. పోలింగ్ అధికారులకు సూచనలు జారీ చేస్తూ పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి, ఉప సర్పంచ్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. 3వ విడతలో 104 గ్రామపంచాయతీ సర్పంచ్, 744 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సాలెగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించి స్టేజ్ ఆరోలకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో రద్దీ లేకుండా చూడాలని ఓటర్లను వరుస క్రమంలో కేంద్రంలోనికి అనుమతించాలని, మధ్యా హ్నం 1 గంటల లోపు వరుసలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని ఎత్తుకొని వెళ్లి..

# ఓటు వేయడానికి సాయపడ్డ కానిస్టేబుల్

**కోటపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

వయసు మీద పడ్డ వృద్ధురాలు తన అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవడానికి పోలింగ్ కేంద్రానికి రాగా ఓటు వేయడానికి సాయం అందించిన పోలీస్ కానిస్టేబుల్ ను అందరు అభినందించారు. బుధవారం మూడవ విడత ఎన్నికలు మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో జరుగుతున్నాయి. కోటపల్లి మండలం సిర్సా గ్రామంలో ఓ వృద్ధురాలు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి కుటుంబ సభ్యుల సాయంతో పోలింగ్ కేంద్రానికి రాగా నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలి సమస్యను గమనించిన స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ నితీన్ వెంటనే స్పందించారు. ఆ వృద్ధురాలిని తన చేతులతో ఎత్తుకొని లోపలికి తీసుకెళ్లారు. వృద్ధురాలికి ఓటు వేసేలా సహకారం అందించి తన సేవాభావాన్ని చాటుకున్నారు. వృద్ధురాలికి సహాయమందించిన కానిస్టేబుల్ ను గ్రామస్థులు అభినందించారు.



# 16 మంది అరెస్టులపై మావోల సంచలన ప్రకటన

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 16 మంది మావోయిస్టుల అరెస్ట్‌పై మావోయిస్టు పార్టీ బుధవారం ఓ లేఖ విడుదల చేశారు. టీజీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ రిలీజ్ అయ్యింది. కకర్ బుడ్డి, బాబ్జీపేట్ గ్రామాల పరిసరాల్లో నిరాయుధంగా ఉన్న మావోయిస్టుల అరెస్ట్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామిక వాతావరణానికి, ప్రజల అభిష్టానికి ఈ అరెస్టులు ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించింది. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన కగార్ యుద్ధానికి మద్దతు ఇవ్వొద్దని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాసింది. ఇతర ప్రతిపక్ష పార్టీలు, సంఘాలు తెలంగాణలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందు నుంచి కొనసాగుతున్న ప్రశాంత వాతావరణాన్ని కొనసాగేందుకు వీలుగా ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చింది. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు వీలుగా ఉద్యమించాలని పిలుపునిస్తున్నామని లేఖలో పేర్కొంది. మావోయిస్టు ముక్త్ ప్రతిపక్ష ముక్త్ లక్ష్యంతో కగార్ యుద్ధాన్ని అమలు చేస్తోందని లేఖలో విమర్శించింది. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ నినాదాలతో దేశంలోని అన్ని పార్టీలను నిర్వీర్యం, నిర్మూలన చేసే పథకం ప్రకారం ముందుకు పోతుందని విమర్శించింది. ఇతర రాజ్యాంగ సంస్థలను, వ్యవస్థలను తన కంట్రోల్‌లో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పాతర వేసిందని.. దానికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణగా వెల్లడించింది. వారు కొనసాగిస్తున్న ఆర్థిక పాలసీలు కార్పొరేట్ల ప్రయోజనాలకు మాత్రమే అని.. వారు తెస్తున్న పాలసీలు, చట్టాలు దేశంలోని ప్రజలకు, పార్టీలకు, సంఘాలకు అన్ని వర్గాలకు ప్రమాదకరమే అని లేఖలో తెలిపింది. అందరూ ఏకమై ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీలకు వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ లేఖలో పేర్కొంది.



## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు సీఓఈ విద్యార్థి

**బెల్లంపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల(సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ) విద్యార్థి పొట్ట లక్ష్మీనరసింహ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఎంపికయ్యాడు. 9వ తరగతి చదువుతున్న సదరు విద్యార్థి ఈనెల 8వ తేదీ కాగజ్‌నగర్ పట్టణంలో అండర్ 14 విభాగంలో బాక్సింగ్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి బంగారు పథకాన్ని కైవాసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కయ్యాడనీ ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఇండివిడ్ ఈవెంట్స్ ఈవెంట్స్ లో ప్రతిభ కనబరిచి క్రీడా భవిష్యత్తుతో పాటు క్రమశిక్షణ అలవర్చుందన్నారు. కళాశాల అధ్యాపక బృందం విద్యార్థికి పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దశరథం కొండలరావు, విజయ్ వ్యాయామ ఉపాధ్యాయులు వామన్ పాల్గొన్నారు.

## సపోర్ట్ ఇంజినీర్ పోస్టుల తుది జాబితా విడుదల

**ఆదిలాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఎన్‌హెచ్‌ఎం విభాగంలో సపోర్ట్ ఇంజినీర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. అభ్యర్థుల మెరిట్ ఆధారంగా రూపొందించిన తుది జాబితాను బుధవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయం విడుదల చేసింది. ఈ జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. అభ్యర్థులు తమ ఎంపికను వెబ్‌సైట్ ద్వారా సరిచూసుకోవాలని కోరారు.

## యోగా గురువు బోయ ఉమారాణికి సన్మానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ప్రముఖ యోగ గురువు బోయ ఉమారాణిని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డాక్టరేట్ యోగ డైనమిక్ అవార్డును అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే అమ్రాజుల శ్రీదేవి నివాసంలో బుధవారం రాత్రి సత్కరించి సన్మానం చేశారు. యోగా గురువు ఉమారాణి యోగ శిబిరాలను నిర్వహిస్తూ ఎంతోమంది ఆరోగ్య పరిరక్షణకు పాటుపడుతున్నదని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. యోగ రంగంలో మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగి బెల్లంపల్లికి జాతీయస్థాయిలో మరింత గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి నివాసంలో యోగా శిక్షణ శిబిరంలో యోగాను అభ్యసిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్, రిటైర్డ్ సింగరేణి అధికారి అమ్మ రాజుల రాజేశ్వర్, యోగ యోగ అభ్యాసకులు, లలిత, దివ్య, మాధవి, మానస, సుజాత, అనిత, భూలక్ష్మి మహిళలు అవార్డు గ్రహీత ఉమారాణిని సన్మానించారు.

## మిట్టపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

**జైపూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగగా, మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభించాల్సిన కౌంటింగ్ ప్రక్రియను అధికారులు కావాలని ఆలస్యం చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పోలింగ్ కేంద్రం ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ కౌంటింగ్ జాప్యంతో పాటు బ్యాలెట్ బాక్సులను మార్చే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. చెన్నూర్ నియోజకవర్గంలో మంత్రి వివేక్ వెంకటస్వామి అరాచకమైన రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అదే సమయంలో కాంగ్రెస్ నాయకులు సైతం ప్రత్యారోపణలకు దిగారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు పరస్పరం పోటాపోటీగా నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులు పరిస్థితి చేయిదాటకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రం పరిసరాల్లో భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. దీనిపై అధికారుల నుంచి ఇంకా స్పష్టమైన ప్రకటన రావాల్సి ఉంది.



## మందమర్రి మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు

### 88.21 శాతం పోలింగ్

**మందమర్రి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

మందమర్రి మండలంలో 10 గ్రామ పంచాయతీలుండగా ఒక జీపీ ఏకగ్రీవం కాగా తొమ్మిది జీపీలకు, 86 వార్డులలో 21 వార్డులు ఏకగ్రీవం కాగా 65 వార్డులకు బుధవారం ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. మండలంలో 11,127 (5,502 పురుషులు, 5,624 మహిళలు, ఇతరులు ఒకరు) మంది ఓటర్లున్నారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా తొమ్మిది గంటల వరకు 3,886 (34.92%), 11 గంటల వరకు 7,737 (69.53%), మధ్యాహ్నం ఒంటి గంట వరకు 9,301 (83.59%) పోలింగ్ జరిగింది. ఒంటి గంట తర్వాత పోలింగ్ కేంద్రాలలో క్యూలో నిలబడ్డ వారు ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత ఓట్ల సంఖ్య 9,815 (4,854 పురుషులు, 4,960 మహిళలు, ఇతరులు1)కి పెరిగింది. దీనితో 88.21 శాతానికి పోలింగ్ చేరుకుంది. మండలంలోని తొమ్మిది జీపీలకు 38 మంది,65 వార్డులకు186 మంది పోటీపడ్డారు.

**విజేతలు వీరే...**

మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నలుగురు, ఇండిపెండెంట్లు నలుగురు, బీఆర్ఎస్ బలపర్చిన ఇద్దరు విజయం సాధించారు. మండలంలోని శంకర్ పల్లి జీపీ సర్పంచుగా పెరుమాల్ల వెంకటేష్ (కాంగ్రెస్ రెబల్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదిల్ పేట జీపీ సర్పంచుగా నిందుకూరు పున్నం (ఇండిపెండెంటు), సారంగపల్లి (తుర్కపల్లి) సర్పంచుగా బచ్చలి రాములు (ఇండిపెండెంటు), పులిమడుగు సర్పంచుగా భుక్య బుజ్జి (ఇండిపెండెంటు), మామిడిగట్టు సర్పంచుగా సుంకరి దివ్య సతీష్ (ఇండిపెండెంటు), అందుగుల పేట సర్పంచుగా ముత్యం రమ (కాంగ్రెస్), బొక్కలగుట్ట సర్పంచుగా మాసు శ్రీనివాస్ (కాంగ్రెస్), చిర్రకుంట సర్పంచుగా రాంటెంకి శ్రీలత తిరుపతి (కాంగ్రెస్), పొన్నారం సర్పంచుగా పెంచాల మధు (బీఆర్ఎస్), వెంకటాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచుగా సేగ్యం వెంకటేష్ (బీఆర్ఎస్) విజయం సాధించారు.



## బెల్లంపల్లిలో ఘనంగా పింఛన్‌దారుల దినోత్సవం

**బెల్లంపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం భవనంలో విశ్రాంతి ఉద్యోగులు బుధవారం పెన్షన్ సాధన దినాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీ ఎస్ నకారే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జాతీయ ఏకీకృత పెన్షన్ సాదనకు కృషి చేసిన డి యస్ నకారె సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. నకారే సుప్రీంకోర్టు కోర్టులో కేసు వెసిచేసిన పోరాటం వల్ల సుప్రీంకోర్టు ఐదుగురి న్యాయమూర్తుల బెనిఫిట్స్ వైవి చంద్రారెడ్డి ధర్మాసనం తేది 17-12-1982 దేశంలోని అన్ని రకాల ఉద్యోగాల కు సమాన పెన్షన్ ఇవ్వాలని తీర్మానించిందన్నారు. సమాన పెన్షన్ సాదకుడు నకారె అన్నారు. బెల్లంపల్లి స్టిఫ్ఓ కరుణ శ్రీ ముఖ్య అతిథిగా హాజరైన మా సంఘంలోని సీనియర్ 80 సంవత్సరాల దాటిన వారిని శాలువాలు కప్పి సత్కరించారు, కరుణ శ్రీ విశ్రాంతి ఉద్యోగులు సత్కరించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి శాఖ అద్యక్షులు లింగయ్య, కార్యదర్శి. ఇ చంద్రశేఖర్, కోశాధికారి, భోజ రాజయ్య, జిల్లా కౌన్సిలర్లు సిహెచ్ శంకర్, కే నర్సయ్య, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.









# మంచిర్యాల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు

**మూడో విడుతలో భారీగా తరలివచ్చిన ఓటర్లు**
**చెన్నూరు నియోజకవర్గంలో 5మండలాల్లో పోలింగ్**
**నాలుగు సర్పంచ్, 153 వార్డు స్థానాలు ఏకగ్రీవం**
**98 సర్పంచ్, 711 వార్డు సభ్యుల స్థానాలకు పోటీ**
**ఓటు హక్కును వినియోగించుకున్న 93 వేల మంది**
**మొత్తంగా 87.78 శాతం పోలింగ్ నమోదు**

**మంచిర్యాల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
చివరి విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. చివరి విడుత ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభంకాగా రాత్రి వరకు కొనసాగింది. అత్యధిక స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు. కాగా పంచాయతీ ఎన్నికల్లో వివిధ సామాజిక వర్గాల వారీగా 50 శాతం మించకుండా రిజర్వేషన్లు కల్పించారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని మొత్తం 306 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాల్లో బీసీలకు 23, ఎస్సీలకు 117, ఎస్టీలకు 29, జనరల్‌కు 137 స్థానాలను కేటాయించారు. అలాగే వార్డు సభ్యుల్లో స్థానాల్లో ఎస్సీలకు 803, ఎస్టీలకు 253, బీసీలకు 334, జనరల్ కేటగరీకి 1290 స్థానాలను రిజర్వ్ చేశారు.

**98 సర్పంచ్, 711 వార్డు సభ్యుల స్థానాలు...**
మూడో విడుత పంచాయతీ ఎన్నికలు చెన్నూరు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని ఏడు మండలాల్లో జరిగాయి. నియోజక వర్గంలోని భీమారం, చెన్నూరు, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించగా ఆయా మండలాల పరిధిలో మొత్తం 102 సర్పంచ్ స్థానాలు, 868 వార్డు సభ్యుల స్థానాలను అధికారులు గుర్తించారు. వాటిలో భీమారం మండలంలో 11 గ్రామ పంచాయతీ (జీపీ)లు ఉండగా, చెన్నూరు మండలంలో 30 జీపీలు, జైపూరు మండలంలో 20 జీపీలు, కోటపల్లి మండలంలో 31 జీపీలు, మందమర్రి మండలంలో 10జీపీలు ఉన్నాయి. ఐదు మండలాల్లోని 102 సర్పంచ్ స్థానాలకు గాను చెన్నూరు మండలం రచ్చపల్లి, కోటపల్లి మండలం ఏసన్వాయి, లక్ష్మీపూర్, మందమర్రి మండలం శంకరపల్లి పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవైన నాలుగు గ్రామాలు పోను మిగతా 98 పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికలు జరుగనుండగా, మొత్తం 390 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అలాగే తుది విడుతలో ఐదు మండలాల పరిధిలోని 98 పంచాయతీల పరిధిలో మొత్తం 868 వార్డు సభ్యుల స్థానాలు ఉండగా, వాటిలో భీమారం మండలంలో మూడు వార్డులు, కోటపల్లి మండలంలోని ఒక వార్డుకు సంబంధించి వివిధ కారణాల వల్ల నామినేషన్లు దాఖలు కాలేదు. వాటితోపాటు ఏకగ్రీవమైన భీమారం మండలంలోని 23, చెన్నూరు మండలంలోని 45, జైపూర్ మండలంలోని ఆరు, కోటపల్లి మండలంలోని 58, మందమర్రి మండలంలోని 21 వార్డులతో కలిపి మొత్తం 153 స్థానాలకు ఎన్నికలు జరగ లేదు. మిగిలిన 711 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా, మొత్తం 1905 మంది అభ్యర్థులు వార్డు సభ్యుల పదవుల కోసం పోటీ పడ్డారు.

**87.78 శాతం పోలింగ్ నమోదు...**
మూడో విడుతలో ఎన్నికలు జరిగిన చెన్నూరు నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ముగిసే సమయానికి మొత్తం 87.78 శాతం పోలింగ్ నమోదైంది. ఐదు మండలాల పరిధిలో మొత్తం 1,06,889 మంది ఓటర్లు ఉండగా 93,822



మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 46,580 మంది ఉండగా, స్త్రీలు 47,240 మంది, ఇతరులు ఇద్దరు ఓటర్లు ఉన్నారు. ప్రారంభంలో కొంచెం మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ అనంతరం ఊపందుకుంది. ఓట్లు వేసేందుకు గ్రామస్థులు తరలి వచ్చారు. ఉదయం 9 గంటల వరకు 27.15 శాతం నమోదైన పోలింగ్, 11 గంటల వరకు 62.38 శాతానికి చేరింది. అలాగే సమయం ముగిసే సరికి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 85.52 శాతం పోలింగ్ నమోదైంది. అప్పటి వరకు క్యూ లైన్‌లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. దీంతో పోలింగ్ శాతం 87.78కి చేరుకుంది.

**మండలాల వారీగా నమోదైన పోలింగ్...**
చెన్నూరు నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో ఎన్నికలు జరిగాయి. వాటిలో అత్యధికంగా కోటపల్లి మండలంలో 89.65 శాతం పోలింగ్ నమోదుకాగా, అత్యల్పంగా జైపూర్ మండలంలో 85.80 శాతం పోలింగ్ నమోదైంది. భీమారం మండలంలో 88.19 శాతం, చెన్నూరు మండలంలో 87.84 శాతం, మందమర్రి మండలంలో 88.21 శాతం పోలింగ్ నమోదైంది.

**ప్రశాంతంగా 3వ విడత ఎన్నికల ప్రక్రియ**
**మంచిర్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 3వ







విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు, 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో 1 లక్ష 6 వేల 889 మంది ఓటర్లు ఉండగా 87.78 శాతంతో 93 వేల 822 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక అనంతరం ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటల వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ఎన్నికలలో గెలుపొందిన వారు విజయోత్సవ వేడుకలు నిర్వహించకూడదని తెలిపారు. గ్రామపంచాయతీ నూతన కార్యవర్గం సమన్వయంతో గ్రామీణ స్థాయి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా 3వ విడతలలో పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

**పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో జరుగుతున్న మూడవ విడత పోలింగ్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. మండలంలోని ఇందారంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఆర్ ఓకి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ సత్యనారాయణ, తహశీల్దార్ వనజా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.












# ఆఖరి పోరు.. ఓటింగ్ జోరు

- 121 పంచాయితీలకు ఎన్నికలు
- పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించి కలెక్టర్
- కేంద్రాల్లో పర్యటిస్తూ పోలీస్ బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లాలో 82.56 శాతం పోలింగ్ శాతం నమోదు


**ఆదిలాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో తుది పల్లెపోరు ప్రశాం తంగా ముగిసింది. జిల్లాలో మూడు విడతల్లో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల సంగ్రామం ఎట్టకేలకు ముగిసాయి. బుధవారం జిల్లాలోని తలమడుగు, గుడిహ త్నూర్, బజార్హత్నూర్, సోనాల, బోథ్, నేరడిగొండ ఇలా ఆరు మండలాల్లో ఎన్నికలు జరగగా, జిల్లా అధికార యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేపట్టగా, పోలీస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 3వ విడత ఎన్నికల్లో మొత్తం 156 పంచాయతీలు ఉండగా, అందులో ఇప్పటికే 35 పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 121 పంచాయితీలకు, 1009 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ సజావుగానే సాగింది. మధ్యాహ్నం 2 గంటల నుండి అధికారులు కౌంటింగ్ ప్రక్రియను ప్రారం భించారు. ఎన్నికలు జరిగే మండలాల పరిధిలో 1,24, 880 ఓటర్లు ఉండగా.. 1,03,104 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 60744 మంది ఓటర్లకు గాను 50597 మంది ఓటు వేశారు. మహిళలు 64,234 మంది ఓటర్లు ఉండగా.. 52,507 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు ఆయా పోలింగ్ కేంద్రాల్లో పర్యటిస్తూ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం తగిన చర్యలు చేపట్టింది. దీంతో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దారు. మూడో విడతలో సైతం పలు పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తయారు చేశారు. పోలింగ్ కేంద్రం ఆవరణలో సెల్ఫీ పాయింట్లను సైతం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఓటర్లతో కలిపి సెల్ఫీ పాయింట్లు వద్ద ఫోటోలు దిగుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.

**చలిని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన ఓటర్లు..**
పల్లెల్లో చలి తీవ్రతను సైతం లెక్క చేయకుండా ఉదయం 7 గంటల నుండే ఓటర్లు క్యూ లైన్‌లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఉదయం వేళ ఓటర్లు పెద్ద సంఖ్యలో రాగా... ఆ తర్వాత క్రమంగా ఓటర్ల సంఖ్య తగ్గుతూ వచ్చింది. ముఖ్యంగా వృద్ధులు సైతం ఓటు హక్కు ను వినియోగించుకునేందుకు ఇతరుల సహకారంతో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేశారు. ఆ తర్వాత రెండు గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా... తొలుత వార్డు మెంబర్ల కౌంటింగ్‌ను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ స్థానాలకు కౌంటింగ్ పూర్తి చేశారు.

**తొలి సారి ఓటు వేసిన 80 ఏళ్ల వృద్ధుడు**
తలమడుగు మండలం భరంపూర్ జడ్పీ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో బోలపతి భూమన్న (వయసు 80) తన తొలి పంచాయతీ ఎన్నిక ఓటు హక్కును వినియోగించారు. ప్రత్యేక సందర్భానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

























# బాలయ్య,బోయపాటి కాంబోలో మరో సినిమా?





నందమూరి బాలయ్య తాజాగా చేసిన అఖండ 2 సినిమా థియేటర్ లలో ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా ఇప్పటికే రూ.100 కోట్లు దాటినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. బాలయ్యబోయపాటి శ్రీను కాంబినేషన్ వచ్చిన ఈ మూవీ నార్త్‌లో కూడా బాగా నడుస్తోందట. హిందూ ధర్మం, శివుడి చుట్టూ సినిమా కథ ఉండటంతో జనాలు ఎగబడి చూస్తున్నారని టాక్. అయితే, అఖండ 2 సినిమా సక్సెస్ అయిన తరుణంలో బాలయ్యబోయపాటి శ్రీను కాంబినేషన్ మరో సినిమా కూడా పట్టేలెక్కనున్నట్లు ఓ న్యూస్ చెక్కర్లు కొడుతోంది. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో ఈ సినిమా రానుందట. ఇప్పటికే బాలయ్యబోయపాటి శ్రీను కాంబినేషన్ 4 సినిమాలు వచ్చి, సక్సెస్ అయ్యాయి. ఇక ఇప్పుడు 5వ సినిమా రాబోతుందట. త్వరలోనే విజయ్ దేవరకొండతో బోయపాటి శ్రీను సినిమా చేయనున్నారట. ఆ మూవీ ఫినిష్ కాగానే, బాలయ్య ప్రాజెక్ట్ ప్రారంభం కానుందట. 2027 వరకు ఈ మూవీ పట్టాలెక్కనుందని టాక్ నడుస్తోంది. దీంతో బాలయ్య ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. కాగా బాలయ్యబోయపాటి శ్రీను కాంబినేషన్ లో సింహా, లెజెండ్, అఖండ, అఖండ 2 సినిమాలు వచ్చాయి.

# మెగాఫోన్ పట్టనున్న ప్రదీప్ రంగనాథన్..



హీరోగా, దర్శకుడిగా వరుస విజయాలు సాధిస్తున్న ప్రదీప్ రంగనాథన్, విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చేస్తున్నారు. ఇందులో కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. షూట్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా పలు వాయిదాలు పడుతూ వస్తుంది. ఈక్రమంలోనే ప్రదీప్ రంగనాథ్ నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. తాజా సమాచారం ప్రకారం.. ప్రదీప్ మరోసారి మెగా ఫోన్ పట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన కథానాయకుడిగా.. నటించనున్న చిత్రానికి దర్శకత్వం కూడా వహించనున్నట్లు టాక్. ఈ విషయంపై ప్రముఖ నిర్మాత క్లారిటీ ఇచ్చింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ అధినేత అర్చన కల్పతి మాట్లాడుతూ.. "ప్రదీప్ రంగనాథన్ ఓ ప్రాజెక్ట్ చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని ఆయనే స్వయంగా తెరకెక్కిస్తున్నారు. ఇది చాలా ఎక్సైటింగ్ సినిమా. మేము వచ్చే ఏడాదిషూట్ ప్రారంభించడంతో పాటు ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నామని చెప్పింది. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు సక్సెస్ అందుకుంటూ దూసుకుపోతున్న సమయంలో ఇలాంటి రిస్క్ అవసరమా? అని అంటున్నారు.

# మరో బాలీవుడ్ ప్రాజెక్టులో తమన్నా



తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.


# నిర్మాతని కళ్లతో కవ్విస్తున్న హెబ్బా పటేల్..

పవర్ ఫుల్ యాక్టర్ బాబీ సింహా, అందాల నటి హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌లుగా నటిస్తున్న ఓ కొత్త చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. మెహర్ యరమతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై యువ కృష్ణ నిర్మిస్తున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో డిసెంబర్ 16న ఘనంగా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత ఎస్‌కేఎన్ క్లాప్ కొట్టగా, వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. చిత్ర స్క్రిప్ట్‌ను తనికెళ్ల భరణి మేకర్స్‌కు అందించగా, ఈ వేడుకలో సినిమా యూనిట్ మొత్తం పాల్గొంది. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, సూర్య శ్రీనివాస్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సినిమాటోగ్రఫీ బాధ్యతలను జి. కృష్ణ దాస్ నిర్వర్తిస్తుండగా, సంగీతాన్ని సిద్ధార్థ సదాశివుని అందిస్తున్నారు. వివేక్ అన్నామలై ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అయితే ఈవెంట్‌లో హెబ్బా పటేల్ తన కళ్ల చూపుతో నిర్మాత ఎస్కేన్‌ని అల్లాడించేసింది. ఇద్దరు ఒకరివైపు ఒకరు అదోలా చూసుకుంటూ ఉండగా ఇదంతా రికార్డ్ అయింది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోకి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో నిర్మాత యువ కృష్ణ మాట్లాడుతూ, "దర్శకుడు మెహర్ నా స్నేహితుడు. ఈ సినిమా కోసం చాలా కథలు విన్నాను. కానీ మెహర్ చెప్పిన కథ నాకు వెంటనే నచ్చింది. ఇది అద్భుతమైన స్క్రిప్ట్‌తో పాటు నటనకు విస్తృత అవకాశాలు ఉన్న కథ. ఈ కథ వినగానే బాబీ సింహ గారే నా మనసులోకి వచ్చారు. ఆయన బిజీగా ఉన్నప్పటికీ కథ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పారు. నిర్మాతగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా, కథకు కావాల్సిన ప్రతిదీ సమకూర్చి ఓ గొప్ప సినిమాతో మీ ముందుకు వస్తాం" అన్నారు. దర్శకుడు మెహర్ మాట్లాడుతూ, ఇది నా దర్శకుడిగా తొలి సినిమా. మీ అందరి ఆశీస్సులు, సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను. మా టీమ్ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. బలమైన కథ, అనుభవజ్ఞులైన నటులు, టెక్నికల్ టీమ్‌తో రూపొందుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర బృందం వెల్లడించింది.



# ఆ మూవీ ఛాన్స్ కొట్టేసిన రవితేజ?





ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అటు రాజకీయాలు, ఇటు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు పవన్ కళ్యాణ్. ఛాన్స్ ఉన్నప్పుడల్లా షూటింగ్ లో పాల్గొని మళ్లీ అమరావతిలో డ్యూటీ చేస్తున్నాడు. చేతినిండా సినిమాలు ఉన్నప్పటికీ, ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రిగా తన బాధ్యతను నిర్వర్తిస్తున్నాడు పవన్ కళ్యాణ్. అయితే ఇంత బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, ఓ క్రేజీ ప్రాజెక్టు చేజేతులా పోగొట్టుకున్నట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ తో దర్శకుడు సురేందర్ రెడ్డి ఓ మాస్ సినిమా చేయాలని చాలా రోజుల నుంచి కథ రాసుకున్నారట. ఈ కథ పవన్ కళ్యాణ్ కు కూడా బాగా నచ్చిందట. దీంతో ఈ మూవీ పట్టాలెక్కే చివరి క్షణంలో ట్విస్ట్ చోటు చేసుకున్నట్లు టాలీవుడ్ సర్కిల్స్ లో ఓ న్యూస్ వైరల్ గా మారింది. బిజీ షెడ్యూల్ నేపథ్యంలో ఈ సినిమాను వదిలేశారట పవన్ కళ్యాణ్. దీంతో ఈ ప్రాజెక్ట్ ను రవితేజతో చేయాలని దర్శకుడు సురేందర్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు టాక్. ఈ మేరకు అధికారిక ప్రకటన త్వరలోనే రానుందట.



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఏఐ ఫొటోస్‌పై నటి శ్రీలీల ఆవేదన వ్యక్తం చేశారు. చేతులు జోడించి వేడుకుంటున్నాను.. దయచేసి ఏఐ జనరేటెడ్ నాన్సెన్స్‌ను ఎంకరేజ్ చేయకండి అని వేడుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. శ్రమను తగ్గించడానికి టెక్నాలజీని వాడుకోవాలని కానీ.. ఇలా దుర్వినియోగం చేయెుద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతీ మహిళ సమాజంలో ఏదో ఒక పని పనిచేసుకుంటూ వెళ్తుంది. ఇలాంటి పరిస్థితులు వారిని బలహీన పరుస్తాయి. దయచేసి ఆపండి. అందరం బాధ్యతగా ఉందాం అని పేర్కొన్నారు. కాగా, తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకున్న శ్రీలీల ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీ యాక్టర్‌గా మారిపోయారు. ఈ భామ డేట్స్ కోసం దర్శక నిర్మాతలు క్యూ కట్టే పరిస్థితి నెలకొంది. రవితేజ, మహేశ్ బాబు సరసన ఇప్పటికే నటించగా.. తాజాగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో వస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం కెరియర్ మంచి పొజిషన్‌లో ఉన్న సమయంలో సోషల్ మీడియా వేడికగా తనను బ్యాడ్ చేసే ప్రయత్నం చేయెుద్దని రిక్వెస్ట్ చేశారు.

# ఏఐ ఫొటోస్‌పై నటి శ్రీలీల ఆవేదన..









# చలిలోనూ ఓటెత్తారు

**సరిహద్దు ప్రాంతంలో ఓటర్ చైతన్యం - తుది దశ పోలింగ్లో 84.97% ఓటింగ్ నమోదు**

**పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కలెక్టర్ - ముధోల్ మండల కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు**



**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటరు చైతన్యం వెల్లి విరిసింది. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న మండలాల్లో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పా టు చేయగా ఉదయం నుండి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు పోలింగ్ కేంద్రాలకు భారీ సంఖ్యలో సంఖ్య లో తరలివచ్చారు. ముధోల్ కుబీర్ బాసర తానూర్ దేగాం తదితర పోలింగ్ కేంద్రాల వద్ద ఒంటిగంట సమయం ముగిసినప్పటికీ క్యూలైన్లో వందలాది మంది ఓటర్లు నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు మందకోడిగా ప్రారంభమైన ఓటింగ్ 9 గంటల తర్వాత ఊపందుకోవడంతో 12 గంటల వరకు పోలింగ్ బూత్ల వద్ద ఓటర్లు తమ ఓటు హ క్కును వినియోగించినందుకు పెద్ద సంఖ్య లో తరలివచ్చారు. బైంసా మండలంలో 83. 90 బాసరలో 82.87 కుబీర్ లో 84.20 ముధోళ్ళ 83.72 తానూరులో 84.99% ఓటింగ్ నమోదు అయ్యింది జిల్లాలో సరాసరిగా 84.97% ఓటింగ్ అధికారులు ప్రక టించారు. కుబీర్ తానూర్ ముధోల్ బాసర బైంసా మండలాలు మహారాష్ట్రకు సరిహద్దులో ఉండడంతో ఓటింగ్ శాతం పెంచేలా జిల్లా కలెక్టర్ అధికారులు చేసిన కృషి ఫలించింది పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు కావా ల్సిన మౌలిక సదుపాయాలను కల్పించారు ముధోల్ మండల కేంద్రంలో ఒకే పాఠశాలలో పదివేల ఓటర్లు ఓటు వేసుకు న్నందుకు ఒక్కసారిగా తరలిరావడంతో ఓటర్లతో కిటకిటలాడింది

**తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ...**
నిర్మల్ జిల్లాలోని 127 గ్రామ పంచాయతీలకు బుధవారం జరిగిన గ్రామపంచా యతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల బైంసా సబ్ కలెక్టర్ సాయి సాంకేత్ కుమార్ బైంసా కుబీర్ తానూర్ ముధోల్ మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ విధానం అక్కడి వసతులు సిబ్బంది పనితీరు ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా ఎస్పీ జానకి పోలింగ్ కేంద్రాల్లో పోలీసు భద్రతను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కు వినియో గించుకునేలా రాజకీయ పార్టీలు సర్పంచ్ అభ్యర్థులు అధికారులు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని సూ చించారు అనంతరం నిర్వహించే అభ్యర్థుల కౌంటింగ్ ఫలితాలు ప్రకటించే వరకు ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు సామా జిక మాధ్యమాల్లో వస్తున్న అసత్యపు ప్రచారాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయవద్దని హెచ్చరించారు.

**ముధోల్ మండల కేంద్రంలో కలకలం...**
ముధోల్ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కొందరు యువకులు మహిళలు ఓటేసిన శిరచుక్కను తొలగించే కెమికల్ని వెలిగించి మళ్లీ ఓటింగ్ పంపే ప్రయత్నాలను పోలీసులు పసుగట్టి ఇద్దరిని అదుపులో తీసుకున్నారు. ఓ వర్గానికి చెంది న అర్ఫావుద్దీన్ మహిళలు ఓటు వేసిన అనంతరం కెమికల్ సాయంతో సిరా చుక్క ను తొలగిస్తున్నట్టు గుర్తించిన పోలీసులు శిరచుక్క బాటిల్ అతని అదుపులో తీసుకొని విచారణ జరుపుతున్నారు. దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించిన కొందరిని కూడా పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన ఏఎస్పీ రాజేష్ మీనా రెవిన్యూ అధికారులు ఎన్నికల సిబ్బంది తగి న చర్యలు తీసుకోవడంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

**పశాంతంగా మూడవ విడత పంచాయతీ ఎన్నికలు**

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం బైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో కల్పించిన వసతులను చూశారు. పోలింగ్ బూత్ ల వారీగా తిరుగుతూ, జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరుసలో నిలబడ్డ ఓటర్లతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయో, అన్ని వసతులు కల్పించారో లేదో వాకబు చేశారు. ఎన్నికల అధికారులు అన్ని ఫారములను నిర్దేశించిన ప్రొఫార్మాలో పూరించాలని అన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పూర్తయ్యే వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను సమయానికి అందించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రాంతాన్ని పరిశీలించి, ఓట్ల లెక్కింపు కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారో లేదో చూశారు. ఓటింగ్ పూర్తి అవ్వగానే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నికను పారదర్శకంగా చేపట్టాలని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ ప్రక్రియను మొత్తం పూర్తి చేయాలని తెలిపారు. వైద్య శిబిరం, సహాయ కేంద్రాలను పరిశీలించారు.

ఆ తర్వాత కుబీర్ మండలం మాలేగాం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉన్నాయేమో అని చూశారు. అధికారులకు పలు కీలుక సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండు దశల్లో ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా పోలింగ్ పూర్తయిందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజలందరూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో పాలుపంచుకున్న అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల కేంద్రం తనిఖీలలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, కుబీర్ ప్రత్యేక అధికారి (ఎస్సీ కార్పొరేషన్ ఈడీ) శంకర్, తహసిల్దార్ లు ప్రవీణ్ కుమార్, శివరాజ్, ఎంపీడీవోలు నీరజ్ కుమార్, సాగర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ముధోల్ ఎన్నికల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**
మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముధోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికల తీరును పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని సూచించారు. సమయానికి ఎన్నికల ప్రక్రియను మొత్తం ముగించాలని పేర్కొన్నారు. ఈ పోలింగ్ కేంద్రం తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ప్రత్యేక అధికారి (ఏడి సర్వే డ ల్యాండ్ రికార్డ్) ఆర్. సుదర్శన్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవ కుమార్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









**పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం**
గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం బుధవారం, జిల్లాలో మూడో విడత ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భైంసా, బాసర, ముధోల్, తానూరు మండలాల్లో ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని చూశారు. ఓట్లు వేయడానికి వచ్చిన ఓటర్లకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.









# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పంచాయతీ ఎన్నికలు

**నాలుగు మండలాల్లో పోటెత్తిన ఓటర్లు - పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐజీ, కలెక్టర్, ఏఎస్పీలు**

**83.32 శాతం పోలింగ్ -104 పంచాయతీల్లో ఓటు హక్కు వినియోగించుకున్న 1,00,815 మంది ఓటర్లు**






**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా బుధవారం జరిగిన తుది విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో తుది విడత 108 గ్రామ పంచాయతీ సర్పంచులు, 938 వార్డులు ఉండగా ఇందులో ఇప్పటికే కాగజ్‌నగర్ మండలంలోని రేగుల గూడ, చింతగూడ రెండు గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు, 186 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.ఆసిఫాబాద్ మండలంలోని రహపల్లి, చిలాటి గూడ గ్రామ పంచాయతీలలో రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ఆ రెండు స్థానాల్లో నామినేషన్లు ధాఖలు కాకపోవడంతో సర్పంచ్ పదవికి ఎన్నికలు జరుగలేదు. దీంతో బుధవారం 104 సర్పంచ్, 744 వార్డు స్థానాలకు పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన పోలింగ్‌లో మొత్తం 1,00,815 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా జిల్లాలో చలి తీవ్రత కారణంగా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు పోలింగ్ మందకొడిగా జరిగింది. ఆ తర్వాత పుంజుకుంది. ఓటు వేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. క్యూలైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు 18.95 శాతం పోలింగ్ నమోదు కాగా 11 గంటల వరకు 55.99 శాతం, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 80.83 శాతం పోలింగ్ నమోదు కాగా పోలింగ్ సమయం ముగిసే వరకు క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోగ జిల్లాలో మొత్తం 83.32 శాతంగా పోలింగ్ నమోదైంది .జిల్లాలో అత్యధికంగా రెబ్బెన మండలంలో 85.64 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా కాగజ్‌నగర్ మండలంలో 81.03 శాతం పోలింగ్ నమోదైంది. ఆసిఫాబాద్ మండలంలో 29731 మంది ఓటర్లకు గాను 25199 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెబ్బెన మండలంలో 28724 మందికి గాను 24599 మంది, తిర్యాణి మండలంలో 18148 మందికి గాను 15039 మంది, కాగజ్‌నగర్ మండలంలో 44401 మందికి గాను 35978 మంది, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఏఎస్పీ చిత్తరంజన్, అదనపు కలెక్టర్‌లు దీపక్ తివారి, డేవిడ్ , సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్‌లు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాల ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటించారు.

**రెబ్బెనలో 86 శాతం పోలింగ్...**

రెబ్బెన మండలంలో బుధవారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల వ్యాప్తంగా 86 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ముఖయంగా ధర్మారంలో 97 శాతం, గంగాపూర్‌లో 90 శాతం, గోలేటిలో 75 శాతం, ఇందిరానగర్‌లో 93 శాతం, జకుకలపల్లిలో 91 శాతం, కైరిగాంలో 90 శాతం, కైరిగూడలో 93 శాతం, కిష్టాపూరలో 89 శాతం, కొమురవెల్లిలో 92 శాతం, కొండపల్లిలో 94 శాతం, లక్ష్మిపూర్‌లో 90 శాతం, మాధవాయిగూడలో 93 శాతం, నంబాలలో 95 శాతం, నారాయణపూరలో 84 శాతం, నవేగాంలో 91 శాతం, పాసిగాంలో 88 శాతం, పులికుంటలో 91 శాతం, రాజారాంలో 90 శాతం, రాంపూర్‌లో 90 శాతం, రెబ్బెనలో 76 శాతం, రోళలపాడులో 92 శాతం, తక్కళ్లపల్లిలో 95 శాతం, తుంగడలో 90 శాతం, వంకులంలో 90 శాతం ఓటింగ నమోదు కావడం జరిగంది. గోలేటి పోలింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్‌రావులు సందర్శించారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పీ చిత్తరంజన్, సీఐ సంజయ్‌కుమార, ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ఎన్నికల కేంద్రాలను పరిశీలించి తగు జాగ్రత్తలు చేపట్టారు. గోలేటి ఎన్నికల కేంద్రాన్ని మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పాటు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ సందర్శించారు.

**ఆసిఫాబాద్ మండలంలో....**

పంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 25 గ్రామ పంచాయతీలు, 198 వార్డు స్థానాల పరిధిలోని మొత్తం 29,731 మంది ఓటర్లు ఉండగా 25,199 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 84.76 శాతం నమోదైంది. మండలంలోని మోతుగూడ పోలింగ్ కేంద్రాన్ని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించారు. అలాగే సాలేగూడ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్‌లు మోతుగూడ, అంకుశపూర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అలాగే ఏఎస్పీ చిత్తరంజన్ తుంపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ శ్యాంనాయక్‌లు తమ ఓటు హక్కును రాజంపేట పోలింగ్ వినియోగించుకున్నారు. ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ పోలింగ్ కేంద్రంలో గురుశిష్యుల కలయిక జరిగింది. 2001లో బెల్లంపల్లి బజారుఏరియా ఉన్నత పాఠశాలలో అబ్దుల్ లతీఫ్ ఉపాధ్యాయుడిగా పని చేసేవారు. అప్పుడు 10వ తరగతిలో కమలాకర్, నాగర్జున చదువుకుంటున్నారు. ప్రస్తుతం లతీఫ్ రెబ్బెన హెచ్‌ఎంగా పని చేస్తుండగా తన శిష్యులైన కమలాకర్ ఆసిఫాబాద్ ఎస్సైగా, నాగర్జున తిర్యాణి మండలంలో బీట్ అధికారిగా పని చేస్తున్నారు. మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా లతీఫ్‌కు మోతుగూడ పీవోగా విదులు నిర్వహిస్తుండగా ఎస్సై కమాలకర్, బీట్ అధికారి నాగర్జునలు సైతం అదే కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. రెండున్నర దశాబ్దల తర్వాత గురు శిష్యులు ఒకే పోలింగ్ కేంద్రంలో విధుల నిర్వహణలో కలుసుకొవడం చర్చనీయంశంగా మారింది.

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం జిల్లాలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం మండలంలోని సాలెగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించి స్టేజ్ ఆరోలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో రద్దీ లేకుండా చూడాలని ఓటర్లను వరుస క్రమంలో కేంద్రంలోనికి అనుమతించాలని, మధ్యా హ్నం 1 గంటల లోపు వరుసలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

**కాగజ్‌నగర్ మండలంలో...**

మూడో విడత ఎన్నికల జరుగుతుండడంతో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఉన్న వసతులుపై సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ లెక్కింపులో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై సిబ్బందికి వివరించారు. మండలంలోని భట్టుపల్లి, బసంతినగర్, రాంనగర్, లైన్‌గూడ పోలింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా సందర్శించారు. భట్టుపల్లి, ఈసుగాం, నజ్రూల్‌నగర్ కేంద్రాలను ఏఎస్పీ చిత్తరంజన్ సందర్శించి బందోబస్తు విషయంలో డీఎస్పీ, సీఐలకు పలు సూచనలు, సలహాలను అందజేశారు.

**అప్రమత్తంగా విధులు నిర్వహించాలి : ఏఎస్పీ చిత్తరంజన్**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెబ్బెన మండలం గోలేటి, ఆసిఫాబాద్ మండలం రాజంపేట, బాబాపూర్ గ్రామలలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ బుధవారం సందర్శించారు. 163 దీచీరీరీ అమలులో ఉన్నందున, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఓటర్లు తప్ప ఇతరులెవరూ రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు, బ్యాలెట్ బాక్సుల తరలింపు సమయంలో, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు.













## ఉపాధి హామీ పథకాన్ని
# నిర్వీర్యం చేసే కుట్ర

**ఆదిలాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
పేదలకు ఉపాధి కల్పించి వారికి అండగా నిలబడేందుకు గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ అన్నారు. టీపీసీసీ, ఏఐసీసీ పిలుపులో భాగంగా ఉపాధి హామీ పథకం పేరు మార్పును ఖండిస్తూ స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. రహదారిపై బైటాయించి కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హెూరెత్తించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. 2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని,గాంధీని అవమానించే రీతిలో ప్రస్తుతం పేరును మార్పు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు.దేశ సమగ్రతను కాపాడేందుకు మహాత్ముడు చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. ప్రపంచ దేశాలు గాంధీని ఆదర్శంగా తీసుకుంటున్నాయని..కేంద్ర ప్రభుత్వం మాత్రం ఉపాధి హామీ చట్టం నీరుగారేలా విధానాలను అమలు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి,మాజీ ఏఐసీసీ సభ్యురాలు గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సంజీవ్ రెడ్డి, నాయకులు గిమ్మ సంతోష్, కలాల శ్రీనివాస్,లోక ప్రవీణ్, శ్రీలేఖ, ప్రేమల,నహిద్, మునిగెల నర్సింగ్ పాల్గొన్నారు.

## జిల్లా వాసులకు మెడికవర్
# హాస్పిటల్‌లో పరీక్షలు



**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో నరాల వ్యాధి బీపీ షుగర్ ఇతర జబ్బులతో బాధపడుతున్న వారికి మెడికవర్ హాస్పిటల్‌లో అవగాహన, ఉచిత పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా సమన్వయకర్త రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో పెరిగిపోతున్న నరాల వ్యాధి నివారణ పద్ధతులపై ప్రజల్లో అవగాహన పెంచి వ్యాధితో బాధపడుతున్న వారికి హైదరాబాదులో మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ అజయ్ డాక్టర్ ముహూర్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజలకు సేవ భావంతో మెడికవర్ హాస్పిటల్ పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో
# మొదటి విజయం మహిళదే

**తలమడుగు, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మూడో విడత స్థానిక ఎన్నికల్లో భాగంగా తలమడుగు మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో బుధవారం సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పల్లి-కే సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గుమ్ముల లక్ష్మి, సమీప ప్రత్యర్థి రుక్మాబాయిపై 39ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం 29 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 7 ఏకగ్రీవం అయ్యాయి.

# కోటపల్లి మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు




## 89.65 శాతం పోలింగ్

**కోటపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా రెండు ఏకగ్రీవం కాగా 29 జీపీలకు, 258 వార్డులుండగా 58 ఏకగ్రీవం కాగా, ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాకపోవడంతో 199 వార్డులకు బుధవారం ఎన్నికలు నిర్వహించారు. 29 జీపీలకు 110 మంది, 199 వార్డులకు 522 మంది పోటీపడ్డారు. మండలంలో 25,941 (12,797 పురుషులు, 13,142 మహిళలు, ఇద్దరు ఇతరులు) మంది ఓటర్లుండగా ఉదయం తొమ్మిది గంటల వరకు 7,426 (28.63%), 11 గంటల వరకు 17,561 (67.70%), మధ్యాహ్నం ఒంటి గంట వరకు 22,303 (85.98%) పోలింగ్ జరిగింది. ఒంటి గంట తర్వాత పోలింగ్ కేంద్రాలలో క్యూలో నిలబడ్డ వారు ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత 23,255 (89.65%) ఓట్లు పోలయ్యాయి.

**ఒక్క ఓటుతో వెంకటి గెలుపు...**
రాజారం గ్రామ పంచాయతీ సర్పంచు అభ్యర్థులకు సమానమైన ఓట్లు రాగా ఎన్నికల అధికారులు రీ కౌంటింగ్ నిర్వహించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి తాటి రాజాగౌడ్‌కు 361 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన చేన్నెల్లి వెంకటికి సైతం 361 ఓట్లు వచ్చాయి. ఇద్దరికి సమానమైన ఓట్లు రావడంతో మరోసారి కౌంటింగ్ మొదలు పెట్టారు. ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటి విజయం సాధించారు.

**సర్పంచులు వీరే...**
మండలంలో 31 గ్రామ పంచాయతీలుండగా లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ సర్పంచుగా పానం మల్లీశ్వరీ (కాంగ్రెస్), ఎసన్ వాయి సర్పంచుగా మారుపాక రజిత (కాంగ్రెస్)లు ఏకగ్రీవం ఎన్నికయ్యారు. జనగాం గ్రామ పంచాయతీ సర్పంచుగా మగ్రిశెట్టి పద్మ (కాంగ్రెస్), కొండంపేట సర్పంచుగా ఆరె వెంకటమ్మ (కాంగ్రెస్), కోటపల్లి సర్పంచుగా ఆలూరి సంపత్ (కాంగ్రెస్), పంగిడి సోమారం పోలం రాకేష్ యాదవ్ (కాంగ్రెస్), రొయ్యలపల్లి సర్పంచుగా సల్పల పురుషోత్తం (కాంగ్రెస్), రాజారాం సర్పంచుగా చెన్నెల్లి వెంకటి (కాంగ్రెస్), ఎడగట్ట సర్పంచుగా దొంగిరి రాజేశ్వరి (కాంగ్రెస్), బబ్బెరచెల్క సర్పంచుగా మూల ప్రదీప్ రెడ్డి (కాంగ్రెస్), బొప్పారం సర్పంచుగా కనుకుల సమ్మక్క (కాంగ్రెస్), నాగంపేట సర్పంచుగా విశాల్ (కాంగ్రెస్), పిన్నారం సర్పంచుగా పొన్నాల తిరుపతి (కాంగ్రెస్), శెట్ పల్లి సర్పంచుగా మంత్రి గోపి (కాంగ్రెస్), మల్లంపేట సర్పంచుగా తాళ్ల వెంకటమ్మ (కాంగ్రెస్), ఆలుగాం సర్పంచుగా మారిశెట్టి మొండక్క వెంకట స్వామి (కాంగ్రెస్), ఏదులబందం సర్పంచుగా గంట బాపు (కాంగ్రెస్), దేవులవాడ సర్పంచుగా దుర్గం సమ్మక్క (కాంగ్రెస్), పులగాం సర్పంచుగా కావేరి సమ్మయ్య (కాంగ్రెస్), రాపన్ పల్లి సర్పంచుగా అట్టెల ప్రభాకర్ (కాంగ్రెస్ రెబల్), కొల్లూర్ సర్పంచుగా సైదుల బుద్దమ్మ (బీఆర్ఎస్), రాంపూర్ సర్పంచుగా మనుమండ్ల రమేష్ (బీఆర్ఎస్), సర్వాయిపేట సర్పంచుగా గుగ్లోత్ రాజేష్ నాయక్ (బీఆర్ఎస్), నక్కలపల్లి సర్పంచుగా కంకణాల సంపత్ రెడ్డి (బీఆర్ఎస్), వెల్మపల్లి సర్పంచుగా మారిశెట్టి శ్యామల మల్లయ్య (బీఆర్ఎస్), పార్ పల్లి సర్పంచుగా తొగరు శ్రీనివాస్ (బీఆర్ఎస్), సిర్సా సర్పంచుగా గుడిసెల పోషక్క (ఇండిపెండెంటు), లింగన్నపేట సర్పంచుగా కొండగుర్ల లావణ్య (ఇండిపెండెంటు), సూపాక సర్పంచుగా కాశెట్టి సతీష్ (ఇండిపెండెంటు), వెంచపల్లి సర్పంచుగా పడాల రవళి (ఇండిపెండెంటు), అన్నారం గ్రామ సర్పంచుగా మొతె లక్ష్మీ (ఇండిపెండెంటు) ఎన్నికయ్యారు.

# నేటి నుంచి పెద్దాపూర్‌లో లోవ భీమయ్యక్ స్వామి జాతర

**కాసిపేట, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని పెద్దాపూర్ కోలంగూడలో శ్రీశ్రీ లోవ భీమయ్యక్ స్వామి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. బుధవారం నుంచి మూడు రోజులు పాటు ఈ జాతర కొనసాగునుంది. ఈ మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పెద్దాపూర్ కోలంగూడెలోని ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీశ్రీ లోవ భీమయ్యక్ దేవస్థానం వద్ద బుధవారం నుంచి పూజలు ప్రారంభమై మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలతో జాతర నిర్వహించనుండగా శుక్రవారంతో ముగయనున్నాయి. ఆదివాసీ సాంప్రదాయాల మేరకు పూజలను చేయనున్నట్లు, ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొంటారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆత్రం మహేష్ తెలిపారు.





# కరెంట్ షాక్‌తో గేదె మృతి

**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ రూరల్ మండలం తల్వేద గ్రామంలో కరెంట్ షాక్‌తో గేదె మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. తల్వేద గ్రామానికి చెందిన బక్కొల్ల సాయేందర్ రోజువారి లాగే తన గేదెలను మేత కోసం పొలాల్లోకి తీసుకెళ్లాడు. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్‌కు గేదె తగలడంతో కరెంట్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డు హైట్ పెరగడంతో ట్రాన్స్ఫార్మర్ గద్దె దిగువ ఉండడంతో గేదె మృతిచెందింది. గమనించిన రైతు వెంటనే విద్యుత్ అధికారులకు తెలుపడంతో సంఘటన స్థలాన్ని సందర్శించారు. చనిపోయిన గేదె విలువ సుమారు 90,000 ఉంటుందని రైతు వాపోయారు. వెటర్నరీ డాక్టరు సంఘటన స్థలంలో పంచనామ నిర్వహించారు. విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు కోరారు.


# కమిటీల ఏర్పాటుకు ఐక్యతతో కృషి చేయాలి



**మంచిర్యాల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
పద్మశాలి నూతన కమిటీల ఏర్పాటుకు ఐక్యతతో కృషి చేయాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చిలగాని బొండయ్య, దేవాలయ కమిటీ అధ్యక్షుడు సిరిపురం రామన్నలు తెలిపారు. నస్పూర్ పద్మశాలి సంక్షేమ సంఘం, శ్రీ లక్ష్మి గణపతి శివ మార్కండేయ దేవాలయం నూతన కమిటీలను జనవరి 4న ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంఘం, ఆలయం కమిటీ కాల పరిమితి ముగిసినందున రద్దు చేసి వచ్చే నెల 4న ఆలయ అవరణలో సమా వేశమై నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. పద్మశాలి కులస్తులు సకాలంలో హాజరై నూతన కమిటీల ఏర్పాటుకు ఐక్యతతో కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వేముల సురేష్, చిప్ప రాజబాబు, కొండ శ్రీనివాస్, కుందారపు రమేష్, శర్వానంద్, నాగరాజు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం

**బెజ్జూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ లను తోటమాలి సంఘం మండల అధ్యక్షుడు ఆదే అశోక్ ఆధ్వర్యంలో కులస్తులు సాలువతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ చండే పద్మ శంకర్, ఉప సర్పంచ్ కృష్ణను సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తోటమాలి కుల సంఘం నుండి సర్పంచ్ ఉప సర్పంచ్ గా గెలవడం శుభదాయకమని మాలి కులస్తులందరూ ఐక్యంగా ఉండి కుల సంఘం ఐక్యతకు కట్టుబడి ఉండాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని సమస్యలను పరిష్కరిస్తానని సర్పంచ్ పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటమాలి కులస్తులు పాల్గొన్నారు.




# తుది పోరులో ఓటర్ల విభిన్న తీర్పు

- 3 విడతల్లో కాంగ్రెస్ మద్దతుదారులకు మెజార్టీ
- అదే రీతిలో బీఆర్ఎస్‌ను బలపర్చిన ఓటర్లు..
- తుది విడత పోరులో సత్తా చాటిన 'కమలం'
- తగ్గేది లేదన్న రెబల్, స్వతంత్ర్య అభ్యర్థులు
- భారీగా ఖర్చు చేసిన అభ్యర్థులు
- అయినా నచ్చిన వారినే గెలిపించిన ఓటర్లు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఉమ్మడి జిల్లాలో మూడు విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభ్యర్థులు ఓటర్లకు పట్టం కట్టారు.. పోటీలో ఉన్న అభ్యర్థులు డబ్బులు ఎంత ఖర్చు పెట్టినా వారికి నచ్చిన అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వలే వార్ వన్ సైడ్ అని కాంగ్రెస్ పార్టీ నేతలు భావించినా ఓటర్లు మాత్రం విలక్షణ తీర్పును ఇచ్చారు. ఉమ్మడి జిల్లా పరిధిలో మెజార్టీ గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించిన ఓటర్లు, మిగతా పంచాయతీల్లో వారికి ధీటుగానే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారు. కొన్ని మండలాల పరిధిలో బీజేపీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులకు కూడా సర్పంచులుగా ఓటర్లు అవకాశం కల్పించారు. స్వతంత్ర, రెబల్స్ అభ్యర్థులను కూడా గద్దెనెక్కించారు. ఈ దఫా ఎన్నికల్లో ఏకగ్రీవాలకు కూడా ఓటర్లు మొగ్గు చూపారు. తాము అందరి వైపు ఉన్నామనే సంకేతం ఓటర్లు ఇచ్చారు.

**పోటాపోటీగా కాంగ్రెస్, బీఆర్ఎస్..**

ఉమ్మడి జిల్లాలో మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. పార్టీ రహితంగా ఎన్నికలు జరిగినా ప్రధానమైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బలపర్చిన అభ్యర్థులను ఎక్కువ గ్రామాల్లో గెలిచారు. ఉమ్మ జిల్లా పరిధిలోని ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో మొదటి రెండు విడతల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు గెలిచారు. అంతే ధీటుగానే బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు పట్టం కట్టారు. కొన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఈ రెండు పార్టీల రెబెల్స్ అనూహ్య రీతిలో గెలిచారు. బీజేపీ అభ్యర్థులు రెండు విడతల్లో అంతగా ప్రభావం చూపకపోయినా తుది విడతపోరులో మాత్రం సత్తాచాటారు. స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు.

**విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీ..**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గతంలో ఎన్నడు లేనంత డబ్బు, మద్యం అభ్యర్థులు ఖర్చు పెట్టారు. అభ్యర్థులు కనీ సం రూ.20లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు చేశారు. మేజర్ గ్రామ పంచాయతీల పరిధిలో అంతకుమించి ఖర్చు పెట్టారు. స్వతంత్ర అభ్యర్థులు కూడా భారీగానే ఖర్చు పెట్టారు. మరోవైపు ఏకగ్రీవాలకు ఈ దఫా ఎక్కువగానే ప్రాధాన్యం ఇచ్చారు. ఊరు కోసం రూ.20 లక్షల వరకు ఖర్చు పెడతామని చెప్పిన వారినే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాల వారీగా ఖర్చు పరిశీలిస్తే ఎమ్మెల్యే ఎన్నికల కంటే ఎక్కువ మొత్తంలో అభ్యర్థులు ఖర్చు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ.40కోట్ల నుంచి రూ.50కోట్ల వరకు ఖర్చు చేయగా గ్రామ పంచాయతీల వారిగా చూస్తే ఒక అసెంబ్లీ పరిధిలోనే రూ.100 కోట్ల వరకు ఖర్చు అయినట్లు అంచనా వేస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీ పట్టుసాధించింది. రెండేళ్ల తర్వాత నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో కీలకమైన గ్రామ పంచాయతీల్లోనూ ఎక్కువ శాతం కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులే గెలుచుకున్నారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు కూడా సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నారు. మొత్తానికి మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల ఈ ఫలితాలు వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీలకు కలిసి వస్తుందని అంచనా వేసుకుంటున్నారు.



## ఒక్క ఓటు సర్పంచులను చేసింది

### నిర్మల్ జిల్లాలో అభ్యర్థుల విజయం

**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో బుధవారం జరిగిన మూడో విడత ఎన్నికల్లో ఒక్క ఓటుతో ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ పదవులు దక్కించుకున్నారు. భైంసా మండలం లింగా గ్రామంలో సుస్మిత రాణి ప్రత్యర్థి స్వాతిపై ఒక్క ఓటు తేడాతో విజయం సాధించింది. సుస్మితారానికి 143 ఓట్లు రాగా స్వాతికి 142 ఓట్లు లభించాయి. ము ధోల్ మండలం రూవి ఎన్నికల్లో మల్లేష్ యాదవ్ సమీప ప్రత్యర్థి గంగాధర్‌పై ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. మల్లే ష్ యాదవ్‌కు 182 ఓట్లు రాగా గంగాధర్‌కు 181 ఓట్లు వచ్చాయి.

## బాక్సింగ్‌లో మెరిసిన అరుణ్

**జన్నారం, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం రోటిగూడకి చెందిన సూర అరుణ్ కుమార్ బాక్సింగ్ క్రీడలో సత్తా చాటాడు. నవంబర్ 29 హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో నిర్వహించిన పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన అరుణ్, జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తులు అతడిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అరుణ్ కుమార్ను ఉత్తమ క్రీడాకారుడిగా తీర్చిదిద్దిన కోచ్ (పీడీ) దేవేందరను ప్రత్యేకంగా అభినందించారు. అరుణ్ కుమార్ మరిన్ని పథకాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామస్తులు అతని ఆశీర్వదించారు.

## తండ్రి బైకు కోనివ్వడం లేదని యువకుడి ఆత్మహత్య



**ఖానాపూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

తండ్రిని బైక్ కొనివ్వమని అడిగితే.. అందుకు తండ్రి నిరాకరించడంతో ఆ యువకుడు ఆత్మహత్య కు పాల్పడిన ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామపంచాయతీ కొమ్ముతాండకు చెందిన భూక్యా బలిరామ్ కుమారుడు భూక్య వెంకటేష్ (21) బుధవారం యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి బలిరామ్ ప్రతి రోజు బైకు కొనివ్వాలని అడిగేవాడని.. తండ్రి పంట వచ్చిన తరువాత కొనిస్తానని చెబుతూ వస్తుండగా.. తన బైక్ కోనివ్వడానికి కాలయాపన చేస్తున్నాడని ఆ యువకుడు క్షనికవేశంతో బుధవారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన పిర్యాదు మేరకు పోలీస్ విచారణ చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

## నిబంధనలు లేకుండా పంట కొనుగోలు చేయాలి



**బేల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఖరీఫ్ సీజన్‌లో పండించిన సోయా పంటను ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్, బీజేపీ రాష్ట్ర నాయకురాలు చిట్యాల సుహాసిని రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జైన థ్, బేల మార్కెట్ యార్డ్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బేల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు సుహాసిని రెడ్డి మాట్లాడుతూ... గత నెలరోజులుగా వివిధ నిబంధనల పేరిట పంట కొనుగోలు చేయకపో వడంతో రైతులు మార్కెట్ లోనే పడిగాపులు కాస్తున్న పట్టించుకునే నాథుడే లేరని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో గురు-శిష్యులు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని మోతుగూడ పోలింగ్ కేంద్రంలో అపూర్వ సంఘటన చోటుచేసుకుంది. 2001లో బెల్లంపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన అబ్దుల్ లతీఫ్, తన పూర్వ విద్యార్థులైన ఎస్.ఐ. కమలాకర్ (ఆసిఫాబాద్ ఎస్.ఐ.) నాగార్జున (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్)లతో ఎన్నికల విధుల్లో భాగంగా కలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారిగా ఉన్న లతీఫ్‌ను కలిసిన శిష్యులు, వారు ఉన్నత స్థాయికి చేరడం పట్ల గురువు ఆనందం వ్యక్తం చేశారు.



### అమ్మ రక్షిత కార్యక్రమాన్ని

## సమర్థవంతంగా కొనసాగించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రసవ మరణాల నిర్మూలనకు అమలు పరుస్తున్న అమ్మ రక్షిత కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలో అమ్మ రక్షిత కార్యక్రమం అమలుపై వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రసవ మరణాలు నిర్మూలించేందుకు ఎక్కడా లేనివిధంగా అమలుపరిచిన అమ్మ రక్షిత కార్యక్రమం ప్రారంభించి ఇటీవలి సమస్యల కాలం పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. అమ్మ రక్షిత కార్యక్రమం అమలు ద్వారా ప్రసవ మరణాలు జిల్లాలో గణనీయంగా తగ్గిపోయాయని పేర్కొన్నారు. అమ్మ రక్షిత కార్యక్రమం అమలు చేసి, ప్రసవ మరణాలు తగ్గింపులో కృషి చేసినందుకు గాను, ఇటీవలి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రసవ మరణాల నిర్మూలనలో కావాల్సిన తోడ్పాటు నిరంతరం అందిస్తామని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అమ్మ రక్షిత కార్యక్రమంలో గ్రామస్థాయిలో అంగన్వాడీ ఆశ కార్యకర్త మొదలుకొని, జిల్లాస్థాయి ప్రసూతి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణ, చొరవ వల్ల జిల్లాలో ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గినట్లు వివరించారు. వీరందరిని కలెక్టర్ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గర్భిణుల ఆరోగ్య సలహాలు, పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన టెలిఫోన్ కాల్ సహాయ సదుపాయం నిరంతరం కొనసాగాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రసవ మరణాల తగ్గింపుకు అమ్మ రక్షిత కార్యక్రమం అమలు పరిచి, ప్రసవ మరణాలను కట్టడి చేసినందుకు కలెక్టర్ అభిలాష అభినవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కరెంట్ షాక్‌తో అయ్యప్ప భక్తుడు మృతి



**కుభీర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండలంలోని పల్సి గ్రామంలో బుధవారం ఉదయం కరెంట్ షాక్‌తో అయ్యప్ప మాలధారణ చేసిన భక్తుడు కైపెల్లి ప్రణీత్ కుమార్ మృతి చెందిన విషాదకర ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రణీత్ కుమార్ ఉదయం పూట అయ్యప్ప మాలధారణకు సంబంధించిన పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకున్నాడు. అనంతరం తాను సాగు చేసిన మొక్కజొన్న పంటకు నీళ్లు పెట్టేందుకు పంట చేనుకు వెళ్లాడు. అక్కడ విద్యుత్ పంప్ సెట్‌ను ఆన్ చేసే సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే కుప్ప కూలి మృతి చెందాడు. ఒకవైపు భక్తి మార్గంలో నడుచుకుంటూ అయ్యప్ప మాలధారణ చేసిన యువకుడు, మరో వైపు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న యువ రైతు ఇలాంటి ప్రమాదంలో మృతి చెందడంపై గ్రామంలోని అయ్యప్ప భక్తులు, యువకులు కన్నీరు పెట్టుకుంటున్నారు. చేతికి అంది వచ్చిన కుమారుడు పూజలు చేసి పంట చేనుకు వెళ్లి తిరిగి రాని లోకానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగా, మృతుని తండ్రి కూడా గతంలో ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం కుటుంబాన్ని మరింత విషాదంలోకి నెట్టింది. ఇదిలా ఉండగా, ఆదివారం ఇదే మండలంలో జరిగిన మరో కరెంట్ ప్రమాదంలో శామ్ అనే అయ్యప్ప భక్తుడు ప్రాణాపాయం నుంచి తృటిలో బయటపడగా, వారం రోజుల్లో రెండో ప్రమాదంగా ప్రణీత్ కుమార్ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.